తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం

19 సెప్టెంబర్ 2026

పేజీలు : 08



Follow :

# తాండూరులో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు బ్రీఫింగ్

- నిమజ్జన శోభాయాత్ర నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం సాగేలా పర్యవేక్షించాలి
- ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలి.
- జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా.



తాండూరు సెప్టెంబర్ 18(జనంసాక్షి)
తాండూరు పట్టణంలో జరగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా తాండూరులోని ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించాల్సిన విధులు, పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయకూడని పనులపై స్పష్టమైన సూచనలు చేశారు. నిమజ్జన శోభాయాత్ర నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం సాగేలా పర్యవేక్షించాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే నిమజ్జన కార్యక్రమం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, రూట్ మేనేజ్‌మెంట్, జనసమూహాల నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు.

నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్పీ తెలిపారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఉన్నతాధికారుల ఆదేశాలను ఖచ్చితంగా పాటిస్తూ సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ ఎన్. యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, జిల్లాలోని ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## బంట్వారంలో ఓటర్ల సమస్యల పరిష్కారానికి హియరింగ్

**బంట్వారం సెప్టెంబర్ 18 జనం సాక్షి :** బంట్వారం మండల కేంద్రంలో శుక్రవారం ఓటర్ హియరింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో తప్పులు ఉన్న వారి నుంచి అధికారులు సంబంధిత ఆధార పత్రాలను స్వీకరించారు. ఓటర్ల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడ ీవో రాములు, తహసీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ రాంగోపాల్, సర్పంచ్ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. యాదగిరి, బీఎల్ ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన కందుకూరు మండల అధ్యక్షుడిగా రామావత్ శ్రీను నాయక్

**కందుకూరు సెప్టెంబర్ 18( జనం సాక్షి ):** సేవాలాల్ సేన కందుకూరు మండల అధ్యక్షుడిగా ఎన్టీఆర్ తండాకు చెందిన రామావత్ శ్రీనివాస్ (శ్రీను) నాయక్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఆసంఘం అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర నాయకత్వం ఆయనకు దిశానిర్దేశం చేస్తూ, మండల స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయాలని, గిరిజన హక్కుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల ని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకులకు, తనకు సహకరించిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేశారు. సేవాలాల్ సేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మండలం లో సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమ ంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల లక్పతి నాయక్, పాత్లావత్ రవి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్త్యా రేఖ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**కొడంగల్ ,సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** కొడంగల్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పర్యవేక్షించారు. ఆలయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, పనుల నాణ్యత, వేగం, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన పనులను సమన్వయంతో పూర్తి చేసి, నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో పాటు ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, తహసిల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో ఉషశ్రీ, సంబంధిత అధికారులు ఉన్నారు.

## అన్యాక్రాంత ప్రభుత్వ భూములను స్వాధీనం చేసి పేదలకు పంపిణీ చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ..

**ముషీరాబాద్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** రాష్ట్రంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, వక్ఫ్, ఫారెస్ట్ భూములపై సమగ్ర విచారణ జరిపి, వాటిని స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలు, దళితులు, గిరిజనులకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22ఎ నిషేధిత భూములు, ధరణి అక్రమాలు, భూ కబ్జాలపై ప్రభుత్వం చేపట్టిన విచారణ పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరగాలని ఆయన కోరారు. రాజకీయ కక్షసాధింపులకు తావులేకుండా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థల ఆధీనంలో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూము లపై కూడా విచారణ చేపట్టాలని అన్నారు. ధరణి, భూభారతి పోర్టళ్లలో సాంకేతిక లోపాల కారణంగా 22ఎ జాబితాలో చిక్కుకున్న చిన్న, సన్నకారు రైతుల ప్రైవేటు పట్టా భూములను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. భూదాన్, సీలింగ్ భూములపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి, విచారణ నివేదికల ఆధారంగా శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. భూ సమస్యల పరిష్కారానికి వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని జాన్ వెస్లీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## యాచారం మండల ఎంఎస్పీ అధ్యక్షుడిగా మస్కు యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక

**యాచారం, సెప్టెంబర్ 18(జనం సాక్షి) :** యాచారం మండల ఎంఎస్పీ (మహాజన సోషలిస్ట్ పార్టీ) మండల అధ్యక్షుడిగా మస్కు యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మస్కు యాదగిరిని నాయకు లు ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు రావుగాళ్ళ బాబు, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు చింతల సాయిలు, బోడ కృష్ణ, బోడ అబ్బయ్య, కంబాలపల్లి జంగయ్య, బోడ ముత్యాలు, కేశనం పెల్లి సాయిలు, కాళ్ల పాండు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ అదనపు తరగతి గదులను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**అంబర్పేట్ సెప్టెంబర్ 18( జనం సాక్షి)**అంబర్పేట్ పరిధిలోని నరేంద్ర నగర్ బస్తీలో కమ్యూనిటీ హాల్ను ప్రారంభించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం సిపిఎల్ పోలీస్ బాయ్స్ హై స్కూల్ ను సందర్శించి అదనపు నూతన తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చిన్ననాటి నుండి విద్యార్థులకు స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రాష్ట్రం కూడా నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మరియు బిజెపి నాయకులు యశ్వంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట్, సెప్టెంబర్ 18(జనం సాక్షి )**ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులు పేదలకు వరం అని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ మూడు చింతలపల్లి నరసింహా రెడ్డికి 60 వేల రూపాయల చెక్కును వజ్రేష్ యాదవ్ నివాసంలో అందజేశారు. ఈ సందర్బంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పేద ప్రజల ఎంతో మేలు జరుగుతుంది చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వేణు గోపాల్ రావు, రాజేంద్రప్రసాద్,జెరరిపోతుల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిని కలిసిన డబ్ల్యూహెచ్ఆర్పిసి

### జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కిఫాయత్



**హైదరాబాద్,సెప్టెంబర్18(జనం సాక్షి)** వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్( డబ్ల్యూహెచ్ఆర్పిసి) నూతన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కిఫాయత్ ఎండి శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ సమస్యలు, మానవ హక్కుల పరిరక్షణ, ప్రజా సంక్షేమ అంశాలపై చర్చించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ న్యాయం, మానవ గౌరవం దక్కేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని డాక్టర్ కిఫాయత్ తెలిపారు.

## నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

### మండల సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్రెడ్డి



**మొయినాబాద్, సెప్టెంబర్ 18, జనంసాక్షి:** ఉపాధ్యాయులు బోధించే నాణ్యమైన విద్యతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని మండల సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్రెడ్డి అన్నారు. శుక్రవారం మండల వరిధిలోని కాశీంబౌలి గ్రామ వంచాయతీ నదీమ్నగర్ సమీపంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై సన్మానం పొందిన వారికి గ్రామ వంచాయతీ ద్వారా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉదయశ్రీ, మండల స్థాయిలో లక్ష్మి, ధనలక్ష్మి ముగ్గురు ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర ఉపాధ్యాయులపైనే ఉందని అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరీషా, ఉవసర్పంచ్ నరేష్యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి -- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య



**అబ్దుల్లాపూర్మెట్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య డిమాండ్ చేశారు. తపస్ సభ్యత్వ అభియాన్లో భాగంగా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ ఫిట్మెంట్ను వెంటనే ప్రకటించాలని కోరారు. పెండింగ్ బిల్లులను చెల్లించి, వార్షిక బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన క్యాలెండర్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ విధానాన్ని వర్తింపజేసి, 190 జీవోను అమలు చేయాలని కోరారు. సీపీఎస్ను రద్దు చేసి ఓపీఎస్ను అమలు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పర్యవేక్షణ పోస్టులను రెగ్యులర్ అధికారులతో భర్తీ చేయాలని పెంటయ్య అన్నారు. ఒకే కేటగిరీకి చెందిన స్కూల్ అసిస్టెంట్ మరో స్కూల్ అసిస్టెంట్ బోధనను పర్యవేక్షించడం, సూచనలు ఇవ్వడం శాస్త్రీయంగా సమంజసం కాదన్నారు. ఇప్పటికే అదనపు బాధ్యతలతో ఎంఈఓలు, పూర్తి అదనపు బాధ్యతలతో డిప్యూటీ ఈఓలు ఉన్నందున పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరారు. ప్యానల్ తనిఖీ బృందాల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని వివిధ విభాగాల ఇన్చార్జీలు, పరీక్షల విభాగం అధికారులు, కోఆర్డినేటర్లను మాత్రమే భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్యానల్ తనిఖీల విధానంపై పునరాలోచన చేసి, పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేసిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందని తపస్ భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ్, మండల అధ్యక్షులు గంట గోపాల్రెడ్డి, రాష్ట్ర బాధ్యులు మహేష్కుమార్, జిల్లా కార్యదర్శి బీకే శంకర్, జిల్లా బాధ్యులు రాజేశ్వర్రెడ్డి, మండల బాధ్యులు ఆస్కని రాజు, రావుల ఐలయ్య, పొట్టి మహేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి 9వ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్

### నియామక ఉత్తర్వులు జారీ చేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్--జనంసాక్షి:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సెప్టెంబర్ 18న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనల మేరకు డివిజన్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై చురుగ్గా పనిచేయాలని వజ్రేష్ యాదవ్ సూచించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ గజ్జల కాంతారావు, గ్రంథలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి ,బండి శ్రీరాములు, కాటపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దళితుల బొందాలు ధ్వంసం చేసి దళితుల పట్టా భూముల పై ఫేక్ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం డిమాండ్



**మోమిన్ పేట, సెప్టెంబర్ 19, (జనం సాక్షి)**దళితుల బొందాలు ధ్వంసం చేసి దళితుల పట్టా భూములపై ఫేక్ డాక్యుమెంట్ లతో రిజిస్టర్ చేసుకున్న ముద్దసీర్, మంతన కాడి కృష్ణం రాజ్, మంటనకడి విక్రమ్ రాజు ల పై కేసులు నమోదు చేసి అరెస్టులు చెయ్యాలి తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేశారు మండల తహసిల్దార్, పోలీస్ స్టేషన్ కార్యాలయం ముందు ధర్నా చేసి అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, ఞా×ఖమీ జిల్లా కార్యదర్శి మహేందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు మేకల శ్రీనివాస్ లు మాట్లాడుతూ 1996 నుండి మోమిన్ పేట్ మండలశీ బూరుగుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 68లో 2-20 రెండున్నర ఎకరాలు, సర్వే నంబర్ 75లో 4-20 నాలుగున్నర ఎకరాలు ఇమాం ఎస్సీ ల భూములు కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో కొమ్ముకయ్యి సంగారెడ్డికి చెందిన మరియు హైదరాబాద్ కు చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు1. మహమ్మద్ ముద్దసేర్, 2.మంతెన కాడి కృష్ణంరాజు, 3.వంశీరాజు, ఆ ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి మోమిన్ పేట మండల ఎమ్మార్వో తో కుమ్ముకయ్యి పట్టలు చేసుకొని దళిత రైతులను భూములకు రాకుండా ఇబ్బందుల గురిచేస్తూ అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపించి జెసిబి లతో బొందలు ధ్వంసం చేసిన వ్యక్తులపై పోలీసులకు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశాము. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేసి జైలుకు



పంపాలని డిమాండ్ చేశారుమా భూముల్లోకి ఎందుకు వచ్చారు ఎందుకు ఇబ్బందుల గురిచేస్తున్నారు అని అడిగినందుకు భూ బాధితులపై దళిత యువకులపై దళిత మహిళలపై కేసులు పెట్టి జైలుకు పంపించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాకలెక్టర్ లకు డిమాండ్ చేస్తున్నాము. దొంగ డాక్యుమెంట్లు సృష్టించి దౌర్జన్యంగా పోలీసు బలగాలతో కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకోకుండా అడ్డు పోయిన దళిత పేద రైతులపై కేసులు పెట్టి జైలుకు పంపడము వల్ల వాహనాలు సేల్ చేయడం కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఇట్టి విషయంపై అనేకసార్లు జిల్లా ఎస్పీ కి డిఎస్పి కి సమాచారం ఇచ్చిన డాక్యుమెంట్ లో చూపించిన మాకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. బ్రోకర్లకు కొమ్ముకాస్తున్నారు జిల్లా కలెక్టర్ తక్షణమే ఆ గ్రామాలను విజిట్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం లేనిచో మండల కార్యాలయం ముందు పోలీస్ స్టేషన్ ముందు నిరాహార దీక్షలు చేపడుతామని ఈ పోలీసులకు ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బాధితులు తెలంగాణ రైతు సంఘం నాయకులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర యూత్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

## గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాము

### మండపం నిర్మాణానికి రూ. 33,000 విరాళం



**యాచారం,సెప్టెంబర్ 18(జనం సాక్షి )**యాచారం మండలం తాడిపర్తి గ్రామంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాములు రూ. 33,000 విరాళంగా అందజేశారు. తన కుమారుడు షణ్ముఖ తేజ్ పుట్టినరోజు సందర్భంగా నీలం రాము దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులకు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నీలం రాములు మాట్లాడుతూ గ్రామంలో యువకులు భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, యువత ఇలాంటి సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు. తన కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ చిన్న సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.

# గ్రామాలలో కుక్కల బెడదను నివారించాలి



**శంకర్ పల్లి, సెప్టెంబర్ 18(జనం సాక్షి):**గ్రామాలలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని చిన్నపిల్లలకు వాటితో ఇబ్బందులు తప్పడం లేదని శేరిగూడ, ఆలం ఖాన్ గూడ,సర్పంచులు నివేదిత,మాధవి లు శుక్రవారం జరిగిన మండల సమీక్ష సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శంకర్ పల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారి సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారులు ఇచ్చిన సమాధానానికి సర్పంచులు సంతృప్తి చెందలేదు.ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కల్పించుకొని బ్లూక్రాస్ సంస్థ వారికి సమాచారం ఇచ్చి గ్రామాలలో కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పశుగణన హోటల్ ద్వారా రైతులు తమ వద్ద ఉన్న పశువుల వివరాలను నమోదు చేసుకోవాలని శంకర్ పల్లి పశువైద్యాధికారి మానస తెలిపారు. శేరిగూడ గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడంలేదని గ్రామ సర్పంచ్ నివేదిత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకురాగా మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వరరావు సమాధానం ఇస్తూ మోకిల వద్ద ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని పనులు పూర్తయితే కొండగల్ శేరిగూడ తదితర గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు.శేరిగూడ గ్రామంలో ప్రభుత్వ భూమి ఉందని సర్వే నిర్వహించాలని సర్పంచ్ నివేదిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శంకర్ పల్లి నుంచి లక్ష్మారెడ్డి గూడెం హైదరాబాద్ రోడ్డు భవనాల శాఖ పరిధి వరకు గల రోడ్డు గుంతల మయంగా తయారయిందని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని లక్ష్మారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ దివ్య సమావేశంలో అధికారులకు దృష్టికి తీసుకురాగా ఆర్ అండ్ బి ఏ ఈ సంధ్యారాణి స్పందిస్తూ శంకర్ పల్లి నుంచి మోమిన్ పేట వరకు హ్యాం రోడ్డుకు నిధులు మంజూరైనయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలుపగా తరచూ ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో ఆరు పాఠశాలల్లో వంట ఏజెన్సీలు వండుతున్నారని వారికి ఆగస్టు వరకు నిధులు విడుదల అయ్యాయని ఎంఈఓ రవీంద్రరావు తెలిపారు.వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ ల ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీల వివరాలను అధికారులు చైతన్య, నర్సింలు తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో చెక్ డ్యాము మరమ్మతులకు గురయ్యాయని వాటిని మరమ్మతు చేయాలని కొత్తపల్లి సర్పంచ్ బల్వంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకురాగా కొత్తపల్లిలో జరిగిన చెక్ డాం నిర్మాణాలు ఇక్రిసెట్ ఆధ్వర్యంలో జరిగాయని వాటి మరమ్మతులు తమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టలేమని సమాధానం ఇవ్వడంతో వివిజి రామ్ జి అధికారి నాగభూషణం ఉపాధి హామీ పథకం ద్వారా మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 624 దరఖాస్తులు పింఛన్ల కోసం వచ్చాయని ఇంకా అర్హులై న వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. 10 గ్రామాలలో డిజిటల్ రేషన్ కార్డులలో తప్పులు దొర్లాయని వాటిని సరిచేసిన అనంతరం పంపిణీ చేయడం జరుగుతుందని శంకరపల్లి తహసిల్దార్ సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మోకిలా ట్రాన్స్కో ఈఈలు ప్రదీప్ కుమార్ ప్రవీణ్ కుమార్,వైద్యాధికారి రేవతి,ఆయా గ్రామాల సర్పంచులు రవీందర్ రెడ్డి, అజీజ్, బల్వంత్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**కొడంగల్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** కొడంగల్ మండలం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు.సమీక్షలో విద్యాశాఖ, వైద్య ఆరోగ్యం, తాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాలు, ఉపాధి హామీ పథకం, విబీజీ రామ్ అమలు తదితర కార్యక్రమాల అమలు తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపై గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేసి ఎంపీడీవోకు సమర్పించాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పథకం అమలులో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సోలార్ తదితర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.మండల స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఎల్ నీ నో ప్రభావం దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టి, ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు ఏర్పడిన వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో ఉషశ్రీ, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్, ఎంఈఓ వెంకట్ రెడ్డి, ఏపీఓ రాములు, ఏపీఎం గోపాల్ ,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు .



# సినీ హీరోయిన్ హెబ్బా పటేల్ సందడి



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**బి.ఎన్.రెడ్డి నగర్‌లోని బొబ్బిలి దామోదర్‌రెడ్డి కన్వెన్షన్‌లో ది చెన్నై షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఎగ్జిబిషన్ అండ్ సేల్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సినీ హీరోయిన్ హెబ్బా పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా హెబ్బా పటేల్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ది చెన్నై షాపింగ్ మాల్ ఎగ్జిబిషన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విభిన్న రకాల వస్త్రాలు, ఉత్పత్తులు అందుబాటులో ఉండటంతో పాటు తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సెప్టెంబర్ 18 నుంచి 27వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నిర్వాహకులు కృష్ణారావు, వెంకట్‌రెడ్డి తెలిపారు. వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, వివిధ రకాల వస్త్రాలు, ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

## నిర్వహించిన కళ్లెం నవజీవన్ రెడ్డి




**హయత్‌నగర్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా హయత్‌నగర్‌లోని శ్రీ చక్ర సహిత మహామాయా రాజరాజేశ్వరి దేవస్థానంలో 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి, దేశ ప్రజల సంక్షేమం, దేశ సమగ్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. భారతదేశం మరింత అభివృద్ధి సాధించాలని, పేదలు, రైతులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సుఖసంతోషాలు, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎండోమెంట్ సెల్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కళ్లెం శంకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ అగమయ్య యాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు జనార్దన్, నర్సింహా, గంగాని రాము, బాలు నాయక్, శంకర్ నాయక్, మొగులయ్య, ఓబీసీ అధ్యక్షుడు ఉగాది బాలు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 18 ( జనం సాక్షి):** విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్ అన్నారు.మరోవైపు పల్లెదవ ఖానా అసంపూర్తి పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళతామన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ సుదర్శన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ఉప సర్పంచ్ తిరుపతయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిలయ్య, ప్రవీణ్ కుమార్ ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి సమీక్ష సమావేశం



**మర్పల్లి సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ( నేడు) మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరవుతున్నట్టు ఎంపీడీవో శాంతమ్మ శుక్రవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శాంతమ్మ కోరారు. మండల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, గ్రామాల వారీగా ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించనున్నట్లు తెలిపారు.

## చేవెళ్లలో మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చేవెళ్ల, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మాజీ సర్పంచ్--ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజా ఆగి రెడ్డి, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, సొసైటీ చైర్మలు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కోఆప్షన్ సభ్యులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల ప్రభాకర్, గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినం కార్యక్రమం



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**బైరామల్‌గూడ డివిజన్ జెడ్పీ రోడ్డు ఆర్ఎస్ఎస్ జంక్షన్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాట అమరవీరులు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్మరించుకున్నారు. అనంతరం పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి బయలుదేరారు. కార్యక్రమంలో గౌని వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ యాదవ్, సోమిరెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, బుర్రం ప్రకాష్, నవనీత్, ప్రవీణ్ కుమార్, సృజన, లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాజీ, ఉమేష్ యాదవ్, కనకరాజు గౌడ్, దామోదర్ రెడ్డి, పాపా రెడ్డి, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం విద్యుత్ అంతరాయం

**కోట్‌పల్లి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** కోట్‌పల్లి మండల కేంద్రంలో ఆదివారం విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ దీపాల ఏర్పాటు, ఈ అంతరాయం ఏర్పడుతుందని అధికారులు వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రజలు, వ్యాపారులు,వినియోగదారులు విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

# కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ ముఖాముఖి

**కొడంగల్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** కొడంగల్ జూనియర్ కళాశాల నందు కానిస్టేబుల్ నియామక పరీక్షకు కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి శుక్రవారం ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యర్థుల విద్యా నేపథ్యం, కోచింగ్ ద్వారా అందుతున్న శిక్షణ, పరీక్షకు వారి సన్నద్ధత, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు నిరంతర సాధన, క్రమశిక్షణ, సమయపాలన ఎంతో ముఖ్యమని సూచించారు. కానిస్టేబుల్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని కేటాయించి ప్రస్తుత అంశాలు, సాధారణ జ్ఞానం,





అంకగణితం, రీజనింగ్ తదితర అంశాలపై పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. గత ప్రశ్నపత్రాలను సాధన చేయడంతో పాటు మాక్ టెస్టులు రాయడం ద్వారా పరీక్షలో సమయపాలన, వేగం, కచ్చితత్వాన్ని పెంచుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షకు సిద్ధం కావాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించి సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, కోచింగ్ సెంటర్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కాటపాక కుమార్

### నియామక ఉత్తర్వులు జారీ చేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**బోడుప్పల్--జనంసాక్షి::**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కాటపాక కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ నెల 18న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు సముచిత బాధ్యతలు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమైన పునాది వేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని కాటేపాక కుమార్‌కు సూచించారు. కార్యకర్తలను కలుపుకొని పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాటపాక కుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యత అప్పగించిన తోటకూర వజ్రేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి డివిజన్‌లో పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో 9వ డివిజన్ అధ్యక్షులుతుంగతుర్తి రవి ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి , దుబ్బాక జైహింద్ గౌడ్ ,దేశగోని శ్రీనివాస్ గౌడ్,బార్ల నాగరాజు,శ్రీను నాయక్,కాటపాక భారత్ లు పాల్గొన్నారు.

# నిబంధనలకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా వైద్యాధికారి డాక్టర్. స్వర్ణకుమారి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి)** రంగారెడ్డి జిల్లాలో రెండు అక్రమ క్లినిక్ లు సీజ్ చేశారు వైద్యాధికారులు హఫీజ్‌పేట్, నార్సింగిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అక్రమ క్లినిక్ లపై తనిఖీలు ముమ్మరం చేశారు డిఈఎంఓ గంగాసాని మంజుల, శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలోహఫీజ్‌పేట్ ఆర్ఐఏ డయాగ్నొస్టిక్ సెంటర్ లు అనుమతులు లేకుండా అన్ని రకాల వైద్య పరీక్షలుమరియు నార్సింగిలోని ప్రియదర్శిని క్లినిక్ ను నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నందుకు డాక్టర్ శ్రీదేవి బృందం ఆధ్వర్యంలో బృందం సీజ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి మాట్లాడుతూజిల్లాలో ఎవరైనా నిబంధనలకు



మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంధని అక్రమ క్లినిక్ లు, అక్రమల్యాబ్ లపై తనిఖీలు కొనసాగుతాయనిహెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పాత వివాదంతో పాల బూత్ నిర్వాహకుడిపై కత్తి దాడి

**వనస్థలిపురం, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**పాత వివాదం నేపథ్యంలో పాల బూత్ నిర్వాహకుడిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుర్రంగుడకు చెందిన దంగేటి భుజంగరావు (72) వనస్థలిపురం ఎన్‌జీఓ కాలనీలో పాల బూత్ నిర్వహిస్తున్నారు. గతంలో శివేందర్ సింగ్ అనే వ్యక్తి భుజంగరావు వద్ద 2బీహెచ్‌కే ప్లాట్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడి, ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సుమారు 5.30 గంటలకు భుజంగరావు పాల బూత్‌కు వెళ్తుండగా ఎస్‌కేడీ నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద శివేందర్ సింగ్ అడ్డగించి కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన భుజంగరావును ఎల్‌బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు చర్యలు తీసుకుంటున్నట్లు వనస్థలిపురం ఎస్హెచ్ఓ రవిబాబు తెలిపారు.



# తాండూర్‌లో పైలెట్ రోహిత్ రెడ్డి పర్యటనకు భారీ స్పందన

**తాండూరు సెప్టెంబర్ 18(జనంసాక్షి)**గణేష్ ఉత్సవాల సందర్భంగా తాండూర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పర్యటన ఉత్సాహభరితంగా సాగుతోంది. గురువారం నుంచి అవిశ్రాంతంగా పట్టణంలోని వివిధ గణేష్ మండపాలను సందర్శిస్తూ.. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ.. నిర్వాహకులు, ప్రజలు, అభిమానులతో మమేకమవుతున్నారు.ప్రతి మండపంలో గణనాథునికి హారతి ఇచ్చి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. గణేశుడి ఆశీస్సులతో తాండూర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.పైలెట్ రోహిత్ రెడ్డి ఎక్కడికి వెళ్తే అక్కడికి అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రామదండులా ఆయన వెంట నడుస్తూ.. కార్లు, బైకులపై వందలాదిగా అభిమానులు ప్రతి మండపానికి చేరుకుంటున్నారు. ఒక మండపం నుంచి మరో మండపానికి పైలెట్ పర్యటన కొనసాగుతున్న కొద్దీ అభిమానుల సందడి మరింత పెరుగుతోంది.గణేష్ మండపాల వద్ద నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాల్లో పైలెట్ రోహిత్ రెడ్డి స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. నిర్వాహకులతో కలిసి భోజన ఏర్పాట్లను పరిశీలిస్తూ.. వచ్చిన భక్తులతో ఆప్యాయంగా ముచ్చటించారు.పర్యటనలో భాగంగా రోడ్డు మీదుగా వెళ్తున్న సమయంలో తనను పిలిచిన ప్రతి ఒక్కరి దగ్గరా పైలెట్ రోహిత్ రెడ్డి ఆగి ఆప్యాయంగా పలకరించారు. అభిమానులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ముందుకు సాగారు. దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపై అభిమానుల సందడితో ట్రాఫిక్ సైతం నిలిచిపోయే పరిస్థితి కనిపించింది.చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ పలకరిస్తూ.. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ.. ప్రజలతో



మమేకమవుతున్న పైలెట్ తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది.పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్‌కు రావడంతో బీఆర్ఎస్ క్యాడర్‌లోనే కాకుండా ప్రజల్లోనూ ఉత్సాహం కనిపిస్తోంది. వరుసగా మండపాల సందర్శన, అభిమానుల స్వచ్ఛంద తరలింపు, ప్రజల ఆత్మీయ పలకరింపులతో పట్టణంలో ఆయన పర్యటన ప్రత్యేకంగా కనిపిస్తోంది.నిన్నటి నుంచి కొనసాగుతున్న పైలెట్ పర్యటనకు మండపం మండపాన లభిస్తున్న స్పందన.. ఆయనకు ప్రజలు, కార్యకర్తలతో ఉన్న అనుబంధానికి మరోసారి అద్దం పడుతున్నదనే చర్చ తాండూర్‌లో వినిపిస్తోంది.గణనాథుని దర్శనం నుంచి అన్నప్రసాద సేవ వరకు.. అభిమానులతో ఆత్మీయ పలకరింపుల నుంచి కార్యకర్తలతో మమేకం వరకు.. తాండూర్‌లో ఎటు చూసినా పైలెట్ రోహిత్ రెడ్డి పర్యటన సందడే కనిపిస్తోంది.ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# బహదూర్‌గూడ రైతులకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

**శంషాబాద్, సెప్టెంబర్18(జనంసాక్షి)**బహదూర్‌గూడలో రైతు భూముల సమస్యపై రైతులు నిర్వహించిన మీడియా బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాహుల్ అప్పా మాట్లాడుతూ.. శంషాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన 5,500 ఎకరాల భూములు ఉన్నప్పటికీ రైతుల పట్టా భూములపై ప్రభుత్వం కన్ను వేయడం సరికాదన్నారు. తన తండ్రి లింగప్పకు చెందిన 32 సర్వే నంబర్‌లోని 5 ఎకరాల భూమిని ఇప్పటికే కోల్పోయామని, రూపాయి రూపాయి కూడబెట్టి బహదూర్‌గూడలో ఇల్లు నిర్మించుకుని వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు.సేత్వార్ రికార్డుల్లో పట్టా భూమిగా ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవద్దని, బుల్లెట్ ట్రైన్‌కు తాము వ్యతిరేకం కాదని, అవసరమైతే ఎయిర్‌పోర్టు భూములను వినియోగించి రైతుల వ్యవసాయ భూములను కాపాడాలని కోరారు. రైతులను రోడ్డున పడేసే విధంగా భూములు తీసుకోవద్దని అన్నారు.రైతుల పక్షాన తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్‌రెడ్డి, కొత్వాల్‌గూడ అధ్యక్షుడు కొణముల శ్రీనివాస్,



మండల అధ్యక్షుడు మోహన్‌రావు, రాహులప్ప, జనార్ధన్, మహేష్‌యాదవ్, ఫాతిమా, అర్జున్, వెంకట్‌రెడ్డి, పురంధాములు, రాచమల్ల రమేష్, జగదీష్, గణేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీ మూడవత్, నరసింహ, శంకర్‌నాయక్, హనుమంతు, శ్రీను తదితర నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆరు నెలలుగా కళాకారుల పెన్షన్ బంద్

## సకల కళల జేఏసీ

ఇకపై పెన్షన్ నిలిచిపోకుండా ప్రతి నెలా శాశ్వత ప్రాతిపదికన డీబీటీ ద్వారా

ముషీరాబాద్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి): తెలంగాణ జానపద కళలను జీవితాంతం కాపాడిన వృద్ధ కళాకారులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌ను వెంటనే పునరుద్ధరించి, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని సకల కళల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈమేరకు హైదరాబాద్ లోని బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్కే హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భాషా సాంస్కృతిక శాఖ ద్వారా సుమారు 1,500 మంది వృద్ధ కళాకారులకు నెలకు రూ.3,016 చొప్పున అందుతున్న పెన్షన్ ఏప్రిల్ 2025 నుంచి నిలిచిపోయిందన్నారు. నిధులు, బడ్జెట్ సమస్యల కారణంగా చెల్లింపులు నిలిచిపోయాయని అధికారులు చెబుతున్నారని




తెలిపారు.ఒగ్గుకథ, బుర్రకథ, గంగిరెద్దు, చిందు యక్షగానం, బైండ్ల, బాలసంతు తదితర జానపద కళారూపాలను తరతరాలకు అందించిన 60 నుంచి 80 ఏళ్ల వయస్సున్న కళాకారులు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, మందులు కొనుగోలు చేసేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ కళాకారుల పెన్షన్‌ను 8వ రకం ఆసరా పెన్షన్‌గా గుర్తించాలని, ఏప్రిల్ 2025 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న 1,500 మంది లబ్ధిదారుల సంఖ్యను పెంచి అర్హులైన 4,000 మందికి పైగా వృద్ధ కళాకారులకు పెన్షన్ వర్తింపజేయాలని కోరారు. చెల్లించే విధానాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ జానపద కళలను తరతరాలకు అందించిన కళాకారులు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. ఇది కేవలం పెన్షన్ సమస్య కాదని, తెలంగాణ సంస్కృతిని కాపాడిన కళాకారుల గౌరవానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్ బకాయిలను విడుదల చేయకపోతే త్వరలో రవీంద్రభారతిని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సకల కళల జేఏసీ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి ఎల్లయ్య, సాదుల జనార్ధన్ దేవరకొండ, జేఏసీ అధ్యక్షురాలు కొండ లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో అగ్ని ప్రమాదం

## హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 18(జనం సాక్షి)**తాండూరు పట్టణంలోని వార్డు నెం. 20లో జరిగిన అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రమాద వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.బాధితులకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# హాజీపూర్ గ్రామంలో నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు,యాలాల సెప్టెంబర్ 18(జనంసాక్షి)** యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తీర్చారు.హాజీపూర్ గ్రామంలో ఉన్న రెండు బోరింగ్ లు ఫెయిల్ కావడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజీపూర్ గ్రామానికి బోర్ వెల్ యంత్రాన్ని పంపించి నూతన బోర్ వేయించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామ నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్, సర్పంచ్ కావాలి సునీత, ఉప సర్పంచ్ కవిత, రాజు, శ్రీనివాస్, వెంకటప్ప, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ముఠా గోపాల్‌ను పరామర్శించిన కేటీఆర్

## యశోద ఆసుపత్రిలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల పరామర్శ.



**ముషీరాబాద్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** ముషీరాబాద్ శాసనసభ్యులు డాక్టర్ ముఠా గోపాల్ మోకాలి శస్త్రచికిత్స అనంతరం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో కేటీఆర్ మాట్లాడి, ముఠా గోపాల్‌కు అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఆయన ఆరోగ్యం గురించి కేటీఆర్‌కు వివరించారు. ముఠా గోపాల్‌ను పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రికి తరలివచ్చారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, సంజయ్ కుమార్, మాదారం కృష్ణారావు, కాలేరు వెంకటేష్, అనిల్ యాదవ్, ముఠా జైసింహ తదితరులు ముఠా గోపాల్‌ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ముఠా గోపాల్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజా సేవలో తిరిగి పాల్గొనాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకోవడంతో అక్కడ సందడి నెలకొంది.

జనంసాక్షి



# గానుగుపల్లి మట్టి పరిమళం

సినిమా.. రెండక్షరాల మాటే కానీ, ఆ కల వెంట పరిగెత్తేవారికి అది ఒక మాయా ప్రపంచం. ఆ మాయలో పడి మోసపోయినా, తిరిగి లేచి తన కలను నిజం చేసుకున్న యువకుడి కథ ఇది. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం గానుగుపల్లి అనే చిన్న గ్రామం నుంచి వచ్చి, నేడు ETV WIN Originals కోసం 'జిల్లేడుచెట్టు' అనే సినిమాకు దర్శకత్వం వహిస్తున్న ఏపూరి శ్రవణ్ కుమార్ అలియాస్ శ్రవణ్ విక్టరీ కథ సినిమాను తలపిస్తుంది.

- మర్రిగూడ, సెప్టెంబర్17 (జనం సాక్షి)

## మోసంతో మొదలైన ప్రయాణం..

## దర్శకుడిగా నిలిపిన పట్టుదల

### హీరో కావాలనుకుని మోసపోయిన రోజు...

శ్రవణ్ తండ్రి మల్లేశం రిటైర్డ్ టీచర్, తల్లి యాదమ్మ గృహిణి. ముగ్గురు అక్కాచెల్లెళ్లు, ఒక తమ్ముడు. చిన్న కుటుంబం, పెద్ద కలలు. పదో తరగతి వరకు నల్లగొండలో చదువుకున్న శ్రవణ్ కు సినిమా అంటే పిచ్చి.

ఇంటర్ చదువుతున్న రోజుల్లో ఓ రోజు పేపర్ లో ప్రకటన చూశాడు – 'భువనగిరిలో సినిమా ఆఫీస్, హీరోలకు ఆడిషన్స్'. ఆ ప్రకటన చూడగానే శ్రవణ్ కళ్లలో మెరుపు. స్నేహితులు అభిషేక్, సంతోష్ తో కలిసి వెళ్లాడు. ఆడిషన్ అయ్యాక "రూ.2,000 కడితే హీరోను చేస్తాం" అన్నారు. అప్పట్లో 2,000 అంటే పెద్ద మొత్తమే. అయినా కల కోసం కట్టాడు. తన స్నేహితులతో కూడా కట్టించాడు. వారం తర్వాత ముగ్గురూ ఆటో మాట్లాడుకుని ఆశగా ఆ ఆఫీస్ కు వెళితే.. అక్కడ తాళం వేసి ఉంది. ఫోన్ స్విచ్ ఆఫ్. అప్పుడు అర్థమైంది తాము మోసపోయామని. ఆ రోజు శ్రవణ్ మనసు ముక్కలైంది. "ఇక జీవితంలో సినిమా వైపు చూడకూడదు" అని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

### కాలేజీలో మళ్లీ వెలిగిన దీపం...

2011లో హైదరాబాద్‌లో http://B.Tech (ECE)లో చేరాడు. మొదటి ఏడాది ఫ్రెషర్స్ ఈవెంట్ లో అందరూ డ్యాన్స్, పాటలు అంటుంటే, తన బెస్ట్ ఫ్రెండ్ గణేష్ మిర్యాల మాత్రం "మేము షార్ట్ ఫిలిం చేస్తాం" అని చెప్పి, హీరోగా శ్రవణ్ పేరు రాసేశాడు.

అంతే.. నిద్రపోయిన నటుడు ఒక్కసారిగా లేచాడు. రాజేష్, కిరణ్, చిట్టి, సుబ్బులతో కలిసి ఓ షార్ట్ ఫిలిం తీశారు. కాలేజీ సెమినార్ హాల్ లో వేసినప్పుడు విద్యార్థులు, లెక్చరర్లు స్టన్ అయ్యారు. ప్రిన్సిపాల్ టీవీఎస్ మూర్తి స్వయంగా వచ్చి భుజం తట్టారు. స్నేహితులు సుమిత్ర, మేఘన, అమూల్య, ఆమని చప్పట్లు కొట్టారు. అప్పుడు శ్రవణ్ కు అర్థమైంది – తన కల చావలేదు, బతికే ఉందని.

### SBI ఉద్యోగం.. కానీ మనసు మాత్రం...

2016లో B.Tech అయ్యాక SBI లో ఉద్యోగం వచ్చింది. ఏడాది పాటు చేశాడు. జీతం, భద్రత అన్నీ ఉన్నాయి. కానీ మనసులో ఏదో వెలితి. రాత్రి పడుకుంటే కెమెరా, కట్, యాక్షన్ అనే మాటలే.

ఉద్యోగం వదిలేసి మళ్లీ అవకాశాల కోసం తిరిగాడు. కానీ ఎక్కడ చూసినా అదే పాత కథ – పరిచయం కావాలి, డబ్బు కావాలి. అప్పుడే తనను తాను ప్రశ్నించుకున్నాడు – "నేను ఎందుకు దర్శకుడిని కాకూడదు? నేనే దర్శకుడినైతే నాలాంటి ఎంతోమంది కుర్రాళ్లకు అవకాశం ఇవ్వొచ్చు కదా?"

ఆ ఒక్క ఆలోచన అతని జీవితాన్ని మార్చేసింది.

### అమ్మ కెమెరా, నాన్న కంప్యూటర్, యూట్యూబ్ గురువు...

తల్లిదండ్రులకు చెప్పాడు. వాళ్లు నమ్మారు. అమ్మ యాదమ్మ తన దాచుకున్న డబ్బుతో కెమెరా కొనిచ్చింది, నాన్న మల్లేశం ఎడిటింగ్ కోసం కంప్యూటర్ కొనిచ్చారు. 2017లో ఇంట్లోనే స్టూడియో మొదలైంది.

డైరెక్షన్ అంటే ఏమిటో తెలియదు. షాట్ ఎలా పెట్టాలో తెలియదు. గురువు ఎవరూ లేరు. ఉన్న ఒకే ఒక్క గురువు – యూట్యూబ్. రాత్రంతా వీడియోలు చూసి నేర్చుకునేవాడు. తానే కెమెరామెన్, తానే ఎడిటర్. డబ్బింగ్ స్టూడియో ఎలా ఉంటుందో కూడా తెలియదు. WonderShare యాప్‌లో హెడ్ సెట్ పెట్టుకుని అర్ధరాత్రి ఇంట్లో అందరూ నిద్రపోయాక నిశ్శబ్దంగా డబ్బింగ్ చెప్పేవాడు.

అలా తీసిన మొదటి షార్ట్ ఫిలిం

"రైతేరాజు"

### రవీంద్రభారతిలో దొరికిన గురువు...

'రైతేరాజు' ప్రీమియర్‌ను రవీంద్రభారతిలో వేశారు. అక్కడే అతని జీవితంలో దేవుడిలా ఒక వ్యక్తి పరిచయమయ్యారు – డా. మామిడి హరికృష్ణ. "ఆ రోజు ఆయన పరిచయం కాకపోతే నేను ఇండస్ట్రీలో ఉండేవాడిని కాదు. మా అమ్మానాన్నలకు నాపై నమ్మకం కలిగించింది ఆయనే. ఆయన పెట్టిన భిక్షే ఇదంతా" అని శ్రవణ్ కళ్లలో నీళ్లతో చెబుతాడు.

ఆ తర్వాత ఓ అవార్డు ఫంక్షన్‌లో 'బంగార్రాజు' దర్శకుడు కళ్యాణ్ కృష్ణ కురసాల శ్రవణ్ ప్రతిభను చూసి అవార్డు ఇచ్చి, తన సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్ గా అవకాశం ఇచ్చారు. "తల్లిదండ్రులు జన్మనిస్తే, కళ్యాణ్ అన్న సినిమాతో పాటు జీవితంలో నిజాయితీ, విలువలు నేర్పించారు" అంటాడు. తర్వాత 'దొరసాని' దర్శకుడు KVR మహేంద్ర వద్ద కూడా పనిచేసి మెళకువలు నేర్చుకున్నాడు.



### ఇప్పుడు 'జిల్లేడుచెట్టు'...

థియేటర్‌లో తన పేరు చూడాలని ఓ థ్రిల్లర్ కథ రాసి రెండేళ్లు నిర్మాతల చుట్టూ తిరిగాడు. కుదరలేదు. అయినా వెనక్కి తగ్గలేదు. ఇటీవల తన కుటుంబంలో జరిగిన ఓ సంఘటన అతన్ని కదిలించింది. దాన్నే కథగా మార్చాడు. అదే 'జిల్లేడుచెట్టు'. ETV WIN Originals నుంచి రాబోతున్న ఈ సినిమాను రుద్ర ఎటర్నల్ ఫిలిమ్స్ నిర్మిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి సంగీతం. కథేంటో ఇప్పుడే చెప్పను అంటున్నాడు శ్రవణ్. ఒక్క మాట మాత్రం చెబుతున్నాడు – "సాంప్రదాయం మనిషి విలువలను మళ్లీ గుర్తు చేసింది."

భువనగిరిలో 2,000 రూపాయలకు మోసపోయిన కుర్రాడు, నేడు తనలాంటి వారికి అవకాశం ఇచ్చే దర్శకుడిగా ఎదిగాడు. ఇది గానుగుపల్లి మట్టిలో నుంచి వచ్చిన పరిమళం. కలను నమ్మితే దారి దొరుకుతుందని నిరూపించిన కథ.








*రాజకీయాల్లో బీసీల ప్రాతినిధ్యం పెంచుతామని అన్ని పార్టీలు ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కోసం పని చేసిన అనేక మంది బీసీ నాయకులు కీలక పదవులు, అసెంబ్లీ టికెట్లు, పార్టీ బాధ్యతల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఎన్నికల సమయంలో బీసీ నినాదం వినిపించినా.. ఆ తర్వాత తమను ద్వితీయ శ్రేణి నాయకత్వానికే పరిమితం చేస్తున్నారనే ఆవేదన నేతల్లో వ్యక్తమవుతోంది. ఉద్యమాలు, పార్టీ కార్యక్రమాల్లో ముందుండే నాయకులకు ఎన్నికల సమయంలో అవకాశాలు దక్కకపోవడం, ఒకసారి అవకాశం వచ్చినా అంతర్గత విభేదాలు, సమన్వయ లోపాలతో ఆశించిన ఫలితాలు రాకపోవడం వంటి పరిణామాలు బీసీ నేతల్లో అంతర్మథనానికి కారణమవుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అందులో భాగంగానే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిస్థితిని పరిశీలిస్తే..*


### ప్రభ కోల్పోతున్న కమ్యూనిస్టులు?

ఒకప్పుడు ఇబ్రహీంపట్నం ప్రాంత రాజకీయాల్లో గణనీయమైన ప్రభావం చూపిన కమ్యూనిస్టు పార్టీలు ప్రస్తుతం తమ పాత బలాన్ని నిలుపుకోలేక పోతున్నాయనే చర్చ ఉంది. గతంలో పలుమార్లు ఇతర పార్టీల మద్దతుతో విజయాలు సాధించినప్పటికీ, స్వతంత్రంగా బలమైన ఓటు బ్యాంకును నిర్మించుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. పార్టీలో గ్రూపు విభేదాలు కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయిలో కొత్త నాయకత్వాన్ని తయారు చేయడంపై తగినంత దృష్టి లేదని కొందరు పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులను కూడా కొనసాగించుకోలేకపోవడం, కొందరు ఇతర పార్టీల వైపు వెళ్లడం పార్టీ బలహీనతకు సంకేతంగా వారు పేర్కొంటున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీ చేసిన గ్రామాల్లో కూడా జిల్లా నాయకత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించలేక పోయిందనే విమర్శలున్నాయి. అభ్యర్థులు క్షేత్రస్థాయిలో పోరాడుతుంటే.. పార్టీ నాయకత్వం మాత్రం ఎన్నికల నిధుల సమీకరణ వంటి అంశాలకే పరిమితమైందనే ఆరోపణలు కూడా లేకపోలేదు.

- పదవులు, టికెట్లలో మాత్రం నిరశే
- బీసీ సాధికారత ఉద్యమాలకూ దూరంగా..
- జెండా మోయడానికే పరిమితమవుతున్న వైనం
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో బలమైన బీసీ నేతలు
- వారికీ ప్రథమ స్థాయి అవకాశాలు అంతంతే

## కులంలో నెగ్గి.. తెరవెనకే మగ్గి

# బీసీ నేతల అంతర్మథనం



## అన్ని పార్టీల్లోనూ ద్వితీయ శ్రేణి పాత్రే

### నినాదాలకే పరిమితమైన బీసీ నాదం..



**రంగారెడ్డి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పార్టీకి సేవలందించిన పలువురు బీసీ నేతలు ప్రస్తుతం రాజకీయంగా వెనుకబడిన పరిస్థితిలో ఉన్నారని వారి అనుచరులు పేర్కొంటున్నారు. పార్టీని సుదీర్ఘ కాలం పాటు తన భుజాలపై మోసిన పాశం లక్ష్మీపతి గౌడ్ జడ్పీ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నప్పటికీ చివరి నిమిషంలో చేజారింది. ప్రస్తుతం వయస్సు రీత్యా ఆయన క్రియాశీల రాజకీయ పాత్ర పోషించడం లేదు. కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ సర్పంచ్‌గా, మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. గత ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ ఆశించినప్పటికీ అవకాశం రాలేదు. కొత్తకుర్మ సత్తయ్య డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. రాచర్ల వెంకటేశ్వర్లు యాచారం ఎంపీపీగా పని చేశారు. పొట్టి ఐలయ్య జడ్పీటీసీగా సేవలందించారు. ఈసీ శేఖర్‌గౌడ్ ఆదిభట్ల సర్పంచ్‌గా సుదీర్ఘకాలం పని చేశారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఇంతటి రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ వీరికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఆశించిన స్థాయిలో అవకాశాలు లభించడం లేదు.

**బీఆర్ఎస్‌లోనూ బలమైన నాయకత్వం..**

బీఆర్ఎస్‌లో కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు రాజకీయంగా తమదైన ముద్ర వేశారు. క్యామ మల్లేష్ గతంలో కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడిగా జిల్లాలో చక్రం తిప్పారు. 2009లో కాంగ్రెస్ తరఫున కూడా పోటీ చేశారు. ఆయన ఓటమికి స్వంత పార్టీ నాయకులే కుట్రలు చేశారని బీసీ వర్గాలు అప్పట్లో ఆరోపించాయి. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. భువనగిరి పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా 2024లో పోటీ చేసి ఓటమి చెందారు. మరోవైపు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అసెంబ్లీ రాజకీయాలపై ఆశలు పెట్టుకున్నప్పటికీ నియోజకవర్గ రాజకీయ సమీకరణాలు ఆయనకు సవాల్‌గా మారుతున్నాయి. పల్లె గోపాల్‌గౌడ్ కూడా బీసీ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. గత ఎన్నికల సమయంలో ఆయన అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పని చేసిన డబ్బికారి శ్రీనివాస్ ప్రస్తుతం రాజకీయంగా సైలెంట్‌గా ఉండటం కూడా బీసీ నాయకత్వంలో చర్చనీయాంశంగా మారింది.

**బీజేపీలోనూ టికెట్లు వచ్చినా..**

బీజేపీలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నేతలకు అవకాశం లభించినప్పటికీ, ఆ పార్టీలో అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం కారణంగా ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేక పోయారనే విశ్లేషణలు ఉన్నాయి. 2018లో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొత్త అశోక్‌గౌడ్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అదే సమయంలో బీసీ వర్గానికి చెందిన గౌరెల్లి అంజయ్య యాదవ్, ముత్యాల భాస్కర్, నాయని సత్య నారాయణ తదితరులు కూడా టికెట్ ఆశించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. టికెట్ విషయంలో ఏర్పడిన అసంతృప్తి పూర్తిగా తొలగకపోవడం, ఎన్నికల సమయంలో నాయకుల మధ్య సమన్వయం కొరవడటం పార్టీకి ప్రతికూలంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. చివరికి నాయక త్వం ఒక్కతాటిపైకి వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో ఓటింగ్ సాధించలేకపో యారు. 2023 ఎన్నికల్లో అశోక్‌గౌడ్‌కు బదులుగా నోముల దయానంద్‌కు బీజేపీ టికెట్ ఇచ్చింది. అయితే ఎన్నికల ప్రచారంలో సమన్వయం లోపించిం దని, స్థానిక నాయకత్వం పూర్తిస్థాయిలో సహకరించలేదనే చర్చ అప్పట్లో సాగింది.

**ఇబ్రహీంపట్నంపై బూర నర్సయ్యగౌడ్ గురి..**

2018లో భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ తరఫున బూర నర్సయ్యగౌడ్ విజయం సాధించారు. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీజేపీలో చేరి 2023లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తనకు ఉన్న రాజకీయ పరిచయాలు, బీసీ సామాజిక వర్గంతో ఉన్న అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్‌లో అసెంబ్లీ రాజకీయాలపై దృష్టి సారిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే నియోజకవర్గంలో జరిగే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆయన భవిష్యత్ రాజకీయ నిర్ణయంపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

### ప్రజా సమస్యలపై ఉద్యమాలు ఎక్కడ..


ఒకప్పుడు ప్రజా సమస్యలను భుజాన వేసుకుని ఉద్యమాలు నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీల్లో ఇప్పుడు అలాంటి కార్యాచరణ తగ్గిందనే విమర్శలున్నాయి. జాతీయ, రాష్ట్ర పార్టీలు ఇచ్చే కార్యక్రమాలను అమలు చేయడానికే నాయకత్వం పరిమితమవుతోందని కార్యకర్తలు అంటున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిపై నిరంతర పోరాటాలు నిర్వహించకపోవడం వల్ల పార్టీకి ప్రజలతో ఉన్న అనుబంధం తగ్గుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యక్తిగత ప్రచారం కంటే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పార్టీకి చెందిన కొందరు వర్గాలు పేర్కొంటున్నాయి. రంగారెడ్డి జిల్లాలో సీపీఐఎం, సీపీఐ పార్టీల బలోపేతంపై రాష్ట్ర స్థాయి నాయకత్వం పర్యవేక్షణ ఉన్నప్పటికీ.. ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదనే విమర్శలున్నాయి. పూర్తిస్థాయి కార్యకర్తల వ్యవస్థను నిర్వహించడం, వారి పనితీరును సమీక్షించడం, అవసరమైన వనరులు సమకూర్చడం వంటి అంశాల్లో కూడా నాయకత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**నినాదాలకు తిలోదకాలు..**

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీల్లో బీసీ నేతల సంఖ్య గణనీయంగానే ఉన్నప్పటికీ.. కీలక నిర్ణయాల్లో వారికి ఎంత మేరకు ప్రాధాన్యం లభిస్తోంది అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.
ఎన్నికల సమయంలో బీసీ నినాదం బలంగా వినిపిస్తున్నా.. టికెట్లు, పార్టీ పదవులు, స్థానిక సంస్థల నుంచి శాసనసభ వరకు రాజకీయ ప్రాతినిధ్యంలో అదే స్థాయిలో అవకాశాలు రావడం లేదనే ఆవేదన బీసీ నాయకుల్లో ఉంది. పార్టీ జెండా మోయడమే కాకుండా నిర్ణయాత్మక స్థాయిలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరుతున్నారు. బీసీ నాయకత్వాన్ని కేవలం ఎన్నికల నినాదంగా కాకుండా పార్టీ నిర్మాణంలోనూ, నిర్ణయాత్మక బాధ్యతల్లోనూ ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటేనే క్షేత్రస్థాయిలో రాజకీయంగా కొత్త నాయకత్వం ఎదిగే అవకాశం ఉంటుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.



చేయి కోల్పోయినా కష్టపడే తత్వాన్ని కోల్పోలేదు... జీవిత భాగస్వామిని కోల్పోయినా బతుకుపై ఆశను వదులుకోలేదు. వయసు 65 ఏళ్లు దాటినా పాఠకులతో పెనవేసుకున్న అనుబంధాన్ని తెంచుకోలేదు. ప్రతిరోజూ తెల్లవారుజామునే ఒంటి చేతితో సైకిల్ తొక్కుతూ 150 పత్రికలను పాఠకుల ఇళ్లకు చేర్చే కోలపూడి డేవిడ్ జీవితం కన్నీళ్లను దిగమింగిన ఓ స్ఫూర్తిదాయక గాథ. నాలుగు దశాబ్దాలకు పైగా పత్రికా పంపిణీనే జీవనాధారంగా చేసుకున్న ఆయనకు ప్రస్తుతం ఓ ఎలక్ట్రిక్ స్కూటర్ అవసరం. మానవతా దృక్పథంతో దాతలు ముందుకొచ్చి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రమాదంలో చేయిపోయినా పాఠకులపై ప్రేమ పోలేదు

# ఒంటి చేతి సైకిల్‌పై 43 ఏళ్ల పత్రికా బంధం

## భార్యను కోల్పోయినా వృత్తిని వీడని డేవిడ్.. రోజూ 150 పత్రికల పంపిణీ

### ఎలక్ట్రిక్ స్కూటర్ అందించి ఆదుకోవాలని వేడుకోలు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)

**ప్రమాదం మిగిల్చిన విషాదం..**

హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్ కాలనీకి చెందిన కోలపూడి పెద్ద ఇస్సాకు, సూర్యమ్మ దంపతుల మూడో సంతానం డేవిడ్. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన పట్టణ ప్రజలకు చిరపరిచితుడు. 1978లో పట్టణంలోని ఓ కర్రకోత మిషన్ (సామిల్)లో డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఎడమ చేయిని కోల్పోయారు. ఒక్కసారిగా జీవితం తలకిందులైనా, ఆత్మవిశ్వాసాన్ని మాత్రం కోల్పోలేదు. ఉపాధి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయన 1983లో పత్రికల పంపిణీని వృత్తిగా ఎంచుకున్నారు. అప్పటి నుంచి నేటి వరకు అదే పనిని కొనసాగిస్తున్నారు.



**భార్య దూరమైనా..**

1990లో వివాహం చేసుకున్న డేవిడ్‌కు ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. కుటుంబ బాధ్యతలను మోస్తూ జీవితాన్ని ముందుకు నడిపిన ఆయనకు 2025 ఏప్రిల్ 14న భార్య అనారోగ్యంతో మృతి చెందడం తీరని విషాదాన్ని మిగిల్చింది. అయినా జీవన పోరాటాన్ని ఆపలేదు. ప్రతిరోజూ తెల్లవారుజామునే సైకిల్‌పై బయలుదేరి పత్రికలను పాఠకులకు చేరవేస్తున్నారు. ఒక చేతితో సైకిల్ తొక్కుతూ, మరోవైపు కుటుంబ పోషణ కోసం శ్రమిస్తూ సాగుతున్న ఆయన జీవన ప్రయాణం చూపరుల హృదయాలను కలచివేస్తోంది.

**నెలంతా కష్టపడితే రూ.1,500 మాత్రమే..**

డేవిడ్ జనంసాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ తన కష్టాలను వివరించారు. నెల రోజుల పాటు శ్రమిస్తే కేవలం రూ. 1,500 మాత్రమే ఆదాయం వస్తుందని తెలిపారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో వర్తకులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, మేధావులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ప్రజలతో తనకు పరిచయాలు ఉన్నప్పటికీ, తన కష్టాలను గుర్తించి ఆదుకునేవారు లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో కొందరు నాయకులు భుజం తట్టి 'నేనున్నాను' అని భరోసా ఇస్తున్నప్పటికీ, ఆ హామీలు ఆచరణలోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**శ్రమకు చేయూతనివ్వాలని..**

తన జీవితం ఎన్ని ఒడిదుడుకులతో నిండినా, కష్టపడే తత్వమే తనకు బలమని డేవిడ్ పేర్కొన్నారు. ప్రస్తుత తరం యువత కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు వినయం, విధేయత, క్రమశిక్షణ, కుటుంబ విలువలను కాపాడుకోవాలని సూచించారు. రోజూ సైకిల్‌పై పత్రికలు పంపిణీ చేస్తున్న డేవిడ్‌కు సౌకర్యవంతమైన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందించి, ఆయన శ్రమకు చేయూతనివ్వాలని స్థానికులు, దాతలు, సేవా సంస్థలను కోరుతున్నారు. నాలుగు దశాబ్దాలుగా పాఠకుల ఇళ్లకు వార్తలను చేరవేస్తున్న ఈ పత్రికా పంపిణీదారుడి జీవితంలో వెలుగులు నింపేందుకు మానవతావాదులు ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

# పల్లె దవాఖానాలే ప్రజారోగ్యానికి వెన్నెముక

### ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదు : డీఎంహెచ్‌వో డా.కె.ఆనంద్

### ఎంఎల్‌హెచ్‌పీలు, రిపోర్టింగ్ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో పల్లె దవాఖానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కె.ఆనంద్ అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని పల్లె దవాఖానాల మెడికల్ ఆఫీసర్లు (ఎంఎల్‌హెచ్‌పీలు), రిపోర్టింగ్ సూపర్వైజర్లతో గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయం లో సమావేశ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా ప్రతి పల్లె దవాఖాన పనిచేయాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పీలు తమ పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

**మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి :** గర్భిణీలను తొలి దశలోనే గుర్తించి నమోదు చేయడం, క్రమం తప్పకుండా ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహించడం, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి పర్యవేక్షించడం వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని డా. ఆనంద్ స్పష్టం చేశారు. అవసరమైన టీకాలు, పోషకాహార సప్లిమెంట్లు అందించడంతో పాటు, అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రాలకు సకాలంలో రిఫర్ చేయాలని సూచించారు. నవజాత శిశువులు, చిన్నారుల్లో జన్యుపరమైన లోపాలు, పోషకాహార సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి :** జ్వరం, విరేచనాలు, టైఫాయిడ్, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలకు పల్లె దవాఖాన స్థాయిలోనే చికిత్స అందించాలని సూచించారు. తీవ్రత ఎక్కువగా ఉన్న కేసులను ఆలస్యం చేయకుండా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని తెలిపారు.

**టిబీ, మధుమేహం నియంత్రణకు ప్రాధాన్యం :** టిబీ నియంత్రణ కార్యక్రమంలో డాట్స్ సేవలు, కుష్ఠ వ్యాధి నిర్మూలనలో డీపీఎంఆర్ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్‌ను నిరంతరం నిర్వహించి, బాధితులకు చికిత్స, ఫాలోఅప్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నిర్లక్ష్యంపై కఠిన చర్యలు :** ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఎంఎల్‌హెచ్‌పీల పాత్ర కీలకమని డా. ఆనంద్ పేర్కొన్నారు. లక్ష్యాల సాధన, ఆన్‌లైన్ డేటా నమోదు, ప్రజలకు సేవలందించడంలో అలసత్వం ప్రదర్శించిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే సేవల కొనసాగింపుపైనా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సమావేశంలో ఉప జిల్లా వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, పల్లె దవాఖానాల ఎంఎల్‌హెచ్‌పీలు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# 27న వైభవోత్సవాలకు ఉపాధ్యాయులు తరలిరావాలి

బి.వెంకటేశ్వర్లు

### కీసరలో ఎస్టీయూటీఎస్ 80వ వసంతాల గోడపత్రిక ఆవిష్కరణ



**కీసర, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం (ఎస్ టి యూ టి ఎస్ ) 80వ వసంతాల వైభవోత్సవాల గోడపత్రికను జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1946లో ఏర్పాటైన ఎస్టీయూ ఉపాధ్యాయుల హక్కుల సాధన, సేవా నిబంధనల పరిరక్షణ, డీఏ, పీఆర్‌సీ తదితర అంశాల్లో కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతంతో పాటు సామాన్య విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో సంఘం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ నెల 27న నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించే 80వ వసంతాల వైభవోత్సవాలకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు చందర్, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, ఉపాధ్యక్షుడు వంశీధర్, సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.